క్లుప్తంగా

మెరుగైన వైద్యం అందించండి

రాయికోడ్(అందోల్): రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ మొగులప్ప అన్నారు. రాయికోడ్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సదుపాయాలు, సౌకర్యాలను పరిశీలించి వివరాలను అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో అదనపు డాక్టర్ నియమకం, తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పీహెచ్‌సీలో పలువురు సిబ్బంది బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యురాలు నిఖిల, అధికారులు సిబ్బంది చంద్రలీల పాల్గొన్నారు.

కాటా శ్రీనివాస్‌గౌడ్‌కు సన్మానం


కాటా శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ చైర్మన్, సభ్యులు

పటాన్‌చెరు టౌన్: భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు సహకరించిన నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్‌ను సోమవారం ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాటా సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కిట్ల పంపిణీ


నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్, నాయకులు

సదాశివపేట(సంగారెడ్డి): పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని పేద ముస్లిం మహిళలకు నిత్యావసర వస్తువులను పట్టణంలోని గౌడ ఫంక్షన్ హాలులో పట్టణ గీతాపారిశ్రామిక సహకార సంఘం నంబర్‌వన్ సొసైటీ అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్‌గౌడ్ సోమవారం పంపిణీ చేశారు. అదేవిధంగా మాజీ చైర్మన్ నర్సింహాగౌడ్, శమంతమ్మల జ్ఞాపకార్థం నిత్యవసర సరుకులను అందజేశారు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జయరాం గౌడ్, నాయకులు అవుసలి నర్సింగ్‌రావు, మామిడిరాజు, వినోద్‌కుమార్, భూపాల్‌గౌడ్, శంకర్‌గౌడ్, వెంకటేశంగౌడ్, రాజమౌలిగౌడ్, ఈశ్వర్‌గౌడ్, వసీం పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి



క్రీడాకారులను సన్మానిస్తున్న కార్పొరేటర్ పుష్ప

రామచంద్రాపురం(పటాన్‌చెరు): క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్ పుష్ప అన్నారు. రామచంద్రాపురం పట్టణంలో కుస్తీ పోటీల్లో జాతీయస్థాయిలో రాణిస్తున్న సుంకు కారుణ్య మూడు రోజుల క్రితం అస్సాంలో జరిగిన జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలో వెండి పతకం సాధించిన సుంకు హర్షవర్ధన్‌రావును సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామచంద్రాపురం పట్టణానికి చెందిన క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించడం ఆనందంగా ఉందన్నారు. కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు నగేష్, బీఎస్‌పీ ప్రధాన కార్యదర్శి సతీష్, జిల్లా అధ్యక్షుడు నటరాజ్, ఇన్‌చార్జి సంజీవ, పటాన్‌చెరు అధ్యక్షుడు శ్రీశైలం, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

సీఎం క్షమాపణలు చెప్పాలి

నారాయణఖేడ్: దళిత డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పట్ల కుల వివక్షత చూపిన విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమెల మాణిక్ డిమాండ్ చేశారు. కులవివక్షతను నిరసిస్తూ ఖేడ్ అంబేడ్కర్ చౌక్‌లో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరి గుట్టలో బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవాలకు ప్రభుత్వం తరపున వెళ్లిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను నేలపై కూర్చోబెట్టి సీఎంతో సహా పలువురు మంత్రులను కుర్చీలలో కూర్చోబెట్టి కులవివక్షతను ప్రదర్శించారని ఆరోపించారు. వెంటనే ఆలయ ఈవోపై చర్యలు తీసుకోవడంతో పాటు సీఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్, షెడ్యూల్ కులాల సేవక్ సమాజ్ ఖేడ్ అధ్యక్షుడు సాయిలు, ఆయా సంఘాల నాయకులు అంజయ్య, హరిపాల్, చంద్రయ్య, అరుణ్ పాల్గొన్నారు.

‘గ్యారంటీ’లపై ఆందోళన వద్దు


బాలసదనం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

- ఖేడ్ సమగ్రాభివృద్ధికి కృషి
- ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల అమలుపై ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండల కేంద్రంలో సోమవారం వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, ఖజానాను ఖాళీ చేసిందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఖేడ్ పట్టణంలో గత ప్రభుత్వం బాల సదనం చిన్నారుల సౌలభ్యంకోసం నిర్మాణానికి నిధులు మంజూరు చేయలేదని, ప్రస్తుతం తాము రూ.కోటి 35 లక్షలు మంజూరు చేయించి పనులు ప్రారంభించామన్నారు. అదేవిధంగా పట్టణంలో బైపాస్ రోడ్డు అభివృద్ధికి రూ.5కోట్ల నిధులతో పనులను ప్రారంభించామని తెలిపారు. పొట్టి శ్రీరాములు చౌక్ నుంచి కోర్టు వరకు రూ.రెండు కోట్లతో రోడ్డు పనులను చేపట్టనున్నట్లు వివరించారు. లింగాపూర్‌లో ఐకేపీ ద్వారా మిల్లెట్ ప్రాసెస్ యూనిట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమాల్లో డీఆర్డీవో జ్యోతి, గిరిజన ప్రాజెక్టు అధికారిణి లలితాకుమారి, ఆర్డీవో అశోక చక్రవర్తి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, కాంగ్రెస్ జిల్లా నాయకులు సుధాకర్‌రెడ్డి, సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహాన్, పండరిరెడ్డి, శంకర్ ముదిరాజ్, తాహెర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యాపరంగా అభివృద్ధి చేస్తా

మనూరు(నారాయణఖేడ్): ఖేడ్ ప్రాంతాన్ని విద్యాపరంగా అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. నాగల్‌గిద్ద మండలంలోని మోర్గి మోడల్ కళాశాల వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యకు ప్రాధాన్యత ఇస్తేనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. విద్యార్థులు రాబోయే పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. టీపీసీసీ సభ్యుడు శంకరయ్యస్వామి, ఎంఈఓ శ్రీనివాస్, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్, ఎంపీడీఓ రాజశేఖర్, నోడల్ అధికారి భాస్కర్, ఎస్ఐ సిద్ధిరాములు, ప్రిన్సిపాల్ రమేశ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

డివిజన్‌ల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: జీహెచ్‌ఎంసీ పరిధిలోని డివిజన్‌ల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జేపీ కాలనీలో 68లక్షల అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్ల పనులకు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్‌తో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అఫ్జల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏప్రిల్ 9న ఉగాది

పటాన్‌చెరుటౌన్: రాబోయేఉగాది పర్వదినాన్ని వచ్చే నెల ఏప్రిల్ 9వ తేదీన నిర్వహించుకోవాలని పటాన్‌చెరు పట్టణంలోని పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించారు. పట్టణంలోని సీతారామస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్ కుమార్‌యాదవ్, మాజీ ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు హాజరయ్యారు. వేద పండితుల సూచనలకు అనుగుణంగా..మార్చ్ 25న హోలీ పండుగ, ఏప్రిల్ 9న ఉగాది, ఏప్రిల్ 15 నుంచి 19 వరకు శ్రీరామనవమి నిర్వహించనున్నట్లు తెలిపారు. మాజీ జెడ్పీటీసీ జైపాల్, మాజీ కార్పొరేటర్లు శంకర్‌యాదవ్, సపాన్నదేవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్


కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, పక్కన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, కౌన్సిలర్లు

సదాశివపేట(సంగారెడ్డి): మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సదాశివపేట పట్టణంలోని మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అపర్ణపాటిల్, మున్సిపల్ కమిషనర్ ఉమా, మహిళా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఘనంగా ఉర్సు ఉత్సవాలు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో సయ్యద్ షాదుల్లా హుస్సేని బాబా (ఉర్సు) ఉత్సవాల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంజన్న, నాయకులు శ్రీనివాస్, సుధాకర్, సుధీర్‌రెడ్డి, అశోక్ సామెల్, బాలరాజ్ గౌడ్, ఇమామ్, ఫయాజ్, ఖుర్షీద్, ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల బాండ్లను బహిర్గతం చేయాల్సిందే

- ఎస్‌బీఐ చైర్మన్‌ను అరెస్టు చేయాలి
- సీపీఎం శ్రేణుల డిమాండ్

జహీరాబాద్ టౌన్: సుప్రీం కోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్‌బీఐ చైర్మన్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర పార్టీ పిలుపు మేరకు సీపీఎం నాయకులు సోమవారం పట్టణంలోని బ్యాంక్ వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ ఎన్నికల బాండ్ల సమాచారాన్ని ఇవ్వడానికి సుప్రీంకోర్టు ఇచ్చిన గడువును ఎస్‌బీఐ ఉల్లంఘించిందన్నారు. మార్చి 6 వరకు వివరాలు ఎన్నికల సంఘానికి అందజేయాలని కోర్టు ఆదేశిస్తూ జూన్ 30 వరకు గడువు కావాలంటూ కోర్టుకు దరఖాస్తు చేసుకుందని గుర్తు చేశారు. అనంతరం బ్యాంక్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సలీమోద్దీన్, బక్కన్న, ముజాహెద్, మని, నరేష్ పాల్గొన్నారు.

ఎన్నికల బాండ్ల వివరాలు బయటపెట్టాలి

నారాయణఖేడ్: ఎన్నికల బాండ్ల వివరాలను బయట పెట్టాల్సిందేనని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు అతిమెల మాణిక్ డిమాండ్ చేశారు. సోమవారం బాండ్ల వివరాలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ నారాయణఖేడ్ ఎస్‌బీఐ ఎదుట ధర్నా నిర్వహించారు. నాయకులు అరుణ్, సతీష్, రాములు, హరిపాల్, ప్రజాసంఘాల నాయకులు సంతోష్, సంజీవ్, సాయిలు, అంజయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


పటాన్‌చెరు టౌన్‌లో...

పటాన్‌చెరు టౌన్ : ఎస్‌బీఐ ఎన్నికల బాండ్లను బహిర్గతం చేయాలని సీపీఎం జిల్లా నాయకులు పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ పటాన్‌చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పటాన్‌చెరులోని ఎస్‌బీఐ ఎదుట ధర్నా నిర్వహించారు. నాయకులు నాగేశ్వరరావు, మూర్తి, సురేష్, రాజు, గంగాధర్ తదిరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ చైర్మన్‌ను అరెస్ట్ చేయాలి

సంగారెడ్డి అర్బన్: సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్‌బీఐ మేనేజర్‌ను అరెస్టు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంగారెడ్డిలోని ఎస్‌బీఐ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం బ్యాంక్ మేనేజర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మానిక్, మల్లేశం, రాజయ్య, నాయకులు యాదగిరి, అశోక్, కష్ణ, రమేష్, మహేష్, బాబూరావు, బాల్‌రాజు, శివ, బాలు తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చూడాలి

- సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి
- ఎంపీపీ మనోజ్‌రెడ్డి


కొండాపూర్ : మాట్లాడుతున్న ఎంపీపీ మనోజ్‌రెడ్డి

కొండాపూర్(సంగారెడ్డి): వేసవికాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎంపీపీ మనోజ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కొండాపూర్‌లోని ఐకేపీ కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండాపూర్ ఎంపీటీసీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ అధికారులు హాజరైన తరువాతనే సమావేశాన్ని ప్రారంభించాలన్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు రావడంలేదని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఏఈ శివారెడ్డిని నిలదీశారు. గంజాయిసాగు, తాగే అలవాటు ఉన్న వారి వివరాలు తెలపాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎక్సైజ్ ఎస్ఐ సతీష్ తెలిపారు. మండల ప్రభుత్వ వైద్యాధికారి డ్యూటీ డాక్టర్‌కు విధులు అప్పజెప్పి డాక్టర్ రేష్మ అంజుమ్ మాత్రం మధ్యాహ్నం 12గంటల నుంచి 3 గంటల మధ్యలో రావడం, పోలియో చుక్కల కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించడం లేదని, ఎంపీటీసీలకు సమాచారం కూడా ఇవ్వడంలేదని పలువురు ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాందాపూర్‌లో అక్రమంగా కన్వర్షన్ చేయకుండా, ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్ పనులు చేపడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ఎంపీటీసీ నరసింహారెడ్డి ప్రశ్నించారు. సమావేశంలో జెడ్పీటీసీ పద్మావతి, తహసీల్దార్ అనిత, ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, ఈఓపీఆర్‌డీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ లక్ష్మి, రామచంద్రయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, పవన్‌కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

గొర్రెల పథకం అమలు, నిర్వహణపై ఆరా


జోగిపేట: సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బాలయ్య

జోగిపేట(అందోల్): అందోలు మండలంలోని వివిధ గ్రామాలకు ఇదివరకు అందిన గొర్రెల పంపిణీపై ఎంపీపీ బాలయ్య, పీఏసీఎస్ చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరా తీశారు. మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గొర్రెల యూనిట్‌లకు సంబంధించి 551 మంది డీడీలు కట్టారని, అందులో 120 మంది తమ డీడీలను క్యాన్సల్ చేసి డబ్బులు ఇవ్వాలని ఫిర్యాదులు వచ్చాయని పశువైద్యాధికారి హర్షవర్ధన్‌రెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు. మండలంలో మన ఊరు మనబడి పథకంలో భాగంగా చేపట్టిన పనులకు బిలుల్లు ఇవ్వాలని కోరితే కొంతమంది కార్యదర్శులు పర్సంటేజీలు అడుగుతున్నారని ఎంపీటీసీ కృష్ణాగౌడ్ ఆరోపించారు. మన ఊరు–మన బడి కింద రూ.75 లక్షల వరకు పనులను చేపడితే బిల్లులు రావడం లేదని జెడ్పీటీసీ రమేష్ తెలిపారు. పోసానిపేట, సంగుపేట, అల్మాయిపేట, తాడ్మాన్నూర్, డాకూరలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ లక్ష్మిప్రసాద్ తెలిపారు. నేరడిగుంటకు ఆర్‌టీసీ బస్సు సర్వీస్‌ను పునఃరుద్ధరించాలని సభ్యులు జోగిపేట బస్టాండ్ కంట్రోలర్ ఫక్రొద్దీన్‌ను కోరగా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎంపీడీవో రాజేష్, తహసీల్దార్ భాస్కర్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ మధుకర్‌రెడ్డి, ఏడీఏ అరుణ, ఏవో విజయరత్న, ఎంఈవో కృష్ణ, ఎంపీటీసీలు జనార్ధన్, నందిని నర్సింహులు, ఉమారాణి జనార్దన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ఎంపీవో సౌజన్య, ఇరిగేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగరాజ్ పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం


మద్యం బాటిళ్లను చూపుతున్న పోలీసులు

కంది(సంగారెడ్డి): అక్రమంగా విక్రయిస్తున్న మద్యం బాటిళ్లను రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రూరల్ ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కంది మండల పరిధిలోని చిమ్నాపూర్ శివారులో ఏర్పాటు చేసిన ఓ షెడ్డు వద్ద మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో సోమవారం పోలీసులు దాడిచేసి 133 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. బాటిళ్లను విక్రయిస్తున్న రాంచందర్ నాయక్ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఇసుక లారీలు పట్టివేత

సంగారెడ్డిటౌన్: కృత్రిమ ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు లారీలను రూరల్ పోలీసులు సోమవారం సీజ్ చేశారు. రూరల్ ఎస్సై వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కంది మండల పరిధిలోని బ్యాతోల్ నుంచి బీదర్‌కు అక్రమంగా రెండు లారీల్లో తరలిస్తుండగా సంగారెడ్డి చౌరస్తా వద్ద అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

సంక్షిప్త వార్తలు

◆ సురేశ్ షెట్కార్‌ను సన్మానం

నారాయణఖేడ్: ఖేడ్‌కు చెందిన మాజీ ఎంపీ, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్‌షెట్కార్‌ని సోమవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, ఆ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డిలను వారివారి స్వగృహాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సురేశ్‌షెట్కార్‌ను సన్మానించారు. సురేశ్‌షెట్కార్ వెంట యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్‌షెట్కార్ ఉన్నారు.

◆ పీఆర్సీ ప్రకటనతో సంబరాలు

సంగారెడ్డి: ప్రభుత్వ ఆర్టీసీ కార్మికులకు 21శాతం పిట్మెంట్ ప్రకటించినందుకు సంగారెడ్డి కొత్త బస్టాండ్ ఎదుట ఆర్టీసీ కార్మికులు, కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఆ పార్టీ రాష్ట్ర నాయకులు తోపాజి కిషన్ డిపో మేనేజర్ ఉపేందర్, ఆర్టీసీ ఉద్యోగులు కృష్ణమూర్తి, కూన సంతోష్‌మార్, గడ్డం రాజు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

◆ దర్గాలో మాజీ ఎమ్మెల్యే పూజలు

వట్‌పల్లి(అందోల్): మండల కేంద్రమైన వట్‌పల్లిలోని వెంకటఖ్వాజా దర్గా ఉత్సవాల్లో భాగంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పాల్గొని దర్గాను దర్శించుకుని ప్రార్థనలు చేశారు. డీసీసీబీ మాజీ ఉపాధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వినోద్‌గౌడ్, నాయకులు వీరారెడ్డి, అశోక్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ శివాజీరావు పాల్గొన్నారు.

◆ విరాళాల అందజేత

జిన్నారం(పటాన్‌చెరు): మండల కేంద్రంలోని శివాలయం నిర్మాణానికి అన్నివర్గాల ప్రజలు, నాయకులు, రియల్టర్‌ల నుంచి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. అక్షయ డెవలపర్స్ అధినేత జీవేందర్‌రెడ్డి రూ.లక్ష, బొల్లారానికి చెందిన భాస్కర్‌రెడ్డి రూ.50వేలు, జైపాల్‌రెడ్డి రూ.21వేల విరాళాలను ఆలయ నిర్వాహకులకు అందజేశారు.

◆ మోదీకి మద్దతుగా ర్యాలీ

జిన్నారం(పటాన్‌చెరు): పీఎం మోదీకి మేమందరం కుటుంబ సభ్యులం అని నినాదాలు చేస్తూ జిన్నారంలోని బీజేపీ మండల అధ్యక్షుడు జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని 140కోట్ల ప్రజలు మోదీ కుటుంబమే అని చెప్పేందుకు గ్రామాల్లో ఈ ర్యాలీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్టీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

కల్హేర్‌లో...

కల్హేర్(నారాయణఖేడ్): ప్రధాని మోదీపై ఆర్జేడి నేత లాలూప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మోదీకి మద్దతుగా మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు యెన్నం అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో ‘మోదీ మా అన్న.. మేము మోదీ కుటుంబ సభ్యులం’ అంటూ ప్లకార్డ్స్ ప్రదర్శన చేపట్టారు. అనిల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు పెద్దన్న పాత్ర పోషిస్తున్న మోదీపై లాలూప్రసాద్ యాదవ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. నాయకులు సంగమేశ్వర్‌రావు, సాయిలు, పండరి, అరవింద్, చంద్రశేఖర్, రాజు, నవీన్, రమేష్, అనిల్, నవీన్, విఠల్, సాయి, గోపాల్ పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌లో...

నారాయణఖేడ్: ప్రధానమంత్రి మోదీకి మద్దతుగా బీజేపీ రాష్ట్రశాఖ పిలుపుమేరకు సోమవారం నారాయణఖేడ్ రాజీవ్ చౌక్‌లో ‘మోదీ మా కుటుంబం.. మోదీ మా పెద్దన్న’ పేరిట ప్రచారం నిర్వహించారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయిరాం, ఖేడ్ మండల అధ్యక్షుడు ఈశ్వరప్ప పాల్గొన్నారు.

ప్లకార్డుల ప్రదర్శన

జోగిపేట(అందోల్): మోదీ హమారా పరివార్ సదస్యహే..హమ్ మోదీ కాపరివార్, తీస్రి బార్ మోదీ సర్కార్ అనే ప్లకార్డులను సోమవారం జోగిపేటలోని క్లాక్‌టవర్ వద్ద బీజేపీ కార్యకర్తలు ప్రదర్శించారు. నియోజకవర్గ కో కన్వీనర్ మహేష్కర్ సుమన్, పట్టణ అధ్యక్షుడు శివశంకర్, ఆందోల్ మండల అధ్యక్షుడు శివచందర్, స్టేట్ కౌన్సిలింగ్ నెంబర్ జగన్, 9వ నంబర్ బూత్ అధ్యక్షులు సతీష్, నవీన్, పట్టణ ప్రముఖ వ్యాపారవేత్తలు గంగయ్య, కాశీనాథ్, కృష్ణమూర్తి కార్యకర్తలు పాల్గొన్నారు.

◆ రంజాన్ మాసంలో సౌకర్యాలు కల్పించాలి

నారాయణఖేడ్: రంజాన్ మాసంలో నారాయణఖేడ్ మున్సిపాల్టీ పరిధిలో మసీదుల వద్ద ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని ఎంఐఎం ఖేడ్ పట్టణ అధ్యక్షుడు మొహిద్ పటేల్ అన్నారు. ఈ మేరకు ముస్లింలతో కలిసి ఖేడ్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్‌కు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు.

◆ గ్యాస్ సమస్య పరిష్కరించండి

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలో గ్యాస్ సమస్యను సత్వరమే పరిష్కరించాలని బీజేపీ నేత ఆనంద్ కృష్ణారెడ్డి కలెక్టర్‌కు విన్నవించారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎక్కువ డబ్బులు తీసుకొని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు గ్యాస్‌ను అందిస్తున్నారని వాపోయారు. ఈ విషయమై తక్షణమే నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

◆ ఉత్తమ ఫలితాలను సాధించాలి

జిన్నారం(పటాన్‌చెరు): రాబోయే పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్‌రెడ్డి సూచించారు. జిన్నారం మండలం.. బొల్లారంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల మెటీరియల్‌ను అందజేశారు. ప్రిన్సిపాల్ శైలజ, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ చలివేంద్రం ప్రారంభం

ఝరాసంగం(జహీరాబాద్): ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. మండల పరిధిలోని కొల్లూరు చౌరస్తాలో కొల్లూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు శివరాజ్ ఏర్పాటు చేసిన చలివేంద్రంను సోమవారం ప్రారంభించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం, ఎంపీటీసీ విజయేందర్ రెడ్డి, నాయకులు సంతోష్ కుమార్ పాటిల్, రాచయ్యస్వామి, ఎజాజ్ బాబా పాల్గొన్నారు.

◆ గురుకుల పాఠశాల సందర్శన

హత్నూర(సంగారెడ్డి): హత్నూరలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సోమవారం తహసీల్దార్ ఫర్హీన్ షేక్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ సుధాకర్, సిబ్బంది ఉన్నారు.

◆ గ్రామసభల ద్వారా దరఖాస్తుల స్వీకరణ

హత్నూర, (సంగారెడ్డి): భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి దరఖాస్తుల స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తహసీల్దార్ ఫర్హీన్ షేక్ అన్నారు. హత్నూర మండలం కొత్తగూడెంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

◆ ఆర్థికసాయం

హత్నూర(సంగారెడ్డి): హత్నూర గ్రామానికి చెందిన నీరుడు సత్యనారాయణ కూతురు మమత పెళ్లికి పటాన్‌రువు మండలం చిట్కూల్ గ్రామం మాజీ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ సహకారంతో రూ.15వేల ఆర్థిక సహాయాన్ని హత్నూర ముదిరాజ్ సంఘం నాయకులు అందజేశారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాములు నాయకులు పెంటేష్ అశోక్ కృష్ణ బాలకష్ణ పాల్గొన్నారు.

◆ సీసీ రోడ్డు పనులు ప్రారంభం

వట్‌పల్లి(అందోల్): అందోలు మండలం అక్సాన్‌పల్లి గ్రామంలోని మోడల్ స్కూల్‌లో రూ.20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి, జిత్తు రెడ్డి, భూమాగౌడ్, మోషయ్య, ఆశయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

◆ 1,764 దరఖాస్తులకు పరిష్కారం

నారాయణఖేడ్: ఖేడ్ రెవెన్యూ డివిజన్ పరిధిలో ధరణి ప్రక్షాళనలో భాగంగా 2,382 దరఖాస్తులు రాగా అందులో ఈ నెల 1వ తేది నుంచి 9వ తేదీ వరకు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో 1,764 సమస్యలను పరిష్కరించినట్లు ఆర్డీఓ అశోక చక్రవర్తి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరో 618 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.

◆ బీజేపీలో చేరిక

రాయికోడ్(అందోల్): మండలంలోని కర్చల్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంఖ్యలో పాల్గొన్నారు.

◆ పాషాకాలనీలో బస్తీదర్శన్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): డివిజన్ పరిధిలోని పాషాకాలనీ సోమవారం బస్తీదర్శన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను కార్పొరేటర్ పుష్ప దృష్టికి తెచ్చారు. చెరువు కట్టపై వెళ్లేమార్గంలో ఉన్న ఓపెన్ డ్రైన్‌లో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగిస్తామని హామీ నిచ్చారు. నాయకులు కిరణ్‌గౌడ్, రాములు, సంతోష్, అలీబాబా తదితరులు పాల్గొన్నారు.